# కొల్లాపూర్‌లో ఎగిరేది గులాబీ జెండానే

## బీరం హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించుకుందాం



వీపనగండ్లలో కారు గుర్తు ప్రచారం చేపడుతున్న బీఆర్ఎస్ నేతలు

వీపనగండ్ల, నవంబర్21: ఈనెల 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ బలపరచిన బీరం హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించుకుందామని మండల బీఆర్ఎస్ నాయకుడు కరుణాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీరం హర్షవర్ధన్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలతో అనేక మంది లబ్ధి పొందుతున్న విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు సాయిబాబా, బాబు రెడ్డి, సమీర్, వీరబాబు, చంటి, కృష్ణయ్య పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత బీరంకే మా మద్దతు

కొల్లాపూర్, నవంబర్ 21: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ పట్టణంలోని 3, 4వ వార్డులకు చెందిన 50మంది కాంగ్రెస్ పార్టీ యువకులు సోమవారం రాత్రి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో 4వవార్డు కౌన్సిలర్ పస్పుల కృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీమణి బీరం విజయమ్మ వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే అభ్యర్థి బీరం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై చేరినట్లు తెలిపారు. అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న కాలనీలను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అభివృద్ధిలో ముందుంచారని, అందుకే తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని చెప్పారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో శివయ్య, హరికృష్ణ, వినోద్, సాయిరాజ్, శివరాజ్, మహేశ్, జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, విజయ్, మహేశ్, యశ్వంత్, క్రాంతికుమార్, వంశీకృష్ణ, బాలాజీ, అశోక్‌కుమార్ తదితరులున్నారు. కార్యక్రమంలో 4వవార్డు బీఆర్ఎస్ నాయకులు బిగులు రవికుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

పాన్‌గల్, నవంబర్21: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఎండి.నజీర్, చిక్కేపల్లి గ్రామానికి చెందిన బాలస్వామి, శ్రీనివాసులుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీరం హర్షవర్ధన్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్‌రావు, సుధాకర్‌యాదవ్, సర్పంచు బాలస్వామి పాల్గొన్నారు.

## స్వార్థ నాయకులకు బుద్ధి చెప్పండి

కోడేరు, నవంబర్ 21: మండలంలోని పసుపుల, నర్సాయపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బీరం ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ఐదుసార్లు ఓట్లు వేసి గెలిపిస్తే ఎలాంటి అభివృద్ధి చేయకుండా మళ్లీ మీ ముందుకు ఓట్లు అడగటానికి వస్తున్నారని, అలాంటి స్వార్థ నాయకులకు మీ ఓటు ద్వారానే గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి బ్యాంక్‌లను లూటీ చేశాడని ఆరోపించారు. కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న తనకు మో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇలాగే అమలు కావాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు.

## బీఆర్ఎస్‌లో చేరిన నక్కలపల్లి వాసులు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 21: మండలంలోని నక్కలపల్లికి చెందిన 50మంది మంగళవారం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే బీరం మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధి కోసం ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్, పండించిన వరి ధాన్యం గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు విషయాన్ని ఎమ్మెల్యే బీరం గుర్తు చేశారు. కొల్లాపూర్ నియోజవర్గం ప్రజలు తనను ఆశీర్వదించి, ఆదరించి కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకులు సుగుణాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

---

- బీరంను గెలిపిద్దాం.. మరింత అభివృద్ధి చేసుకుందాం
- ఇంటింటి ఎన్నికల ప్రచారంలో బీరం విజయమ్మ



వీపనగండ్ల: గులాబీ కండువా వేసి ఆహ్వానిస్తున్న బీరం హర్షవర్ధన్ రెడ్డి

పెద్దకొత్తపల్లి/ పెంట్లవెల్లి, నవంబర్ 21: కొలాపూర్ నియోజకవర్గంలో ఈసారి ఎన్నికల్లోనూ గులాబీ జెండానే ఎగురుతుందని బీరం విజయమ్మ అన్నారు. మంగళవారం ఆమె స్థానిక నాయకులతో పాటు మండల పరిధిలోని మరికల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలంలో చేపట్టిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. గత 20 ఏండ్లలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నాయని, కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం చేపట్టిన అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారని అన్నారు. పెద్దకొత్తపల్లి మండలంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించారని, మం డల కేంద్రంలో విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారని నేడు ఎమ్మెల్యే బీరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయించి, తరగతులు ప్రారంభించారని అన్నారు. గ్రామాల్లో కార్యకర్తలు ఎమ్మెల్యే బీరం గెలుపు కొరకు ప్రచారం ముమ్మరం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆ గ్రా మ సర్పంచ్ కృష్ణవేణి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేశ్‌రావు, నాయకులు వసంతం స్వామి, బండి రవికుమార్, మంగదొడ్డి వెంకటయ్య, వెంకటస్వామి, రాములు తదితరులు ఉన్నారు.

**పెంట్లవెల్లిలో..**

పెంట్లవెల్లి మండలంలోని శింగవరం, తడకలవారితండా, జటప్రోల్, గోప్లాపురం, కొండూరు, మంచాలకట్ట, మల్లేశ్వరం, ఎంగంపల్లితండా గ్రామాలతోపాటు మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఇంటింటికీ తిరిగి వివరిస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. 30న జరుగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి, వేయించి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కే ఖాజా, నాగరాజు, విజయ్, మండల నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, రాంభూపాల్‌రెడ్డి, పోతుల వెంకటేశ్వర్లు, మతీన్, విజయరామారావు, శేషేంద్రప్రసాద్, భాస్కర్, రామకృష్ణ, డిష్ శేఖర్, యాగౌస్, కుమార్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**బీఆర్ఎస్‌లోకి వల్లభాపురంతండావాసులు**

వీపనగండ్ల, నవంబర్ 21: కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని 20 మంది వల్లభాపురం తండావాసులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీరం హర్షవర్ధన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని, పార్టీలకతీతంగా అన్నివర్గాల ప్రజలు బీఆర్ఎస్‌తో కలిసి వచ్చి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకలు అభిలాష్‌రావు, మండల నాయకుడు బాల్‌చంద్రి పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



పెద్దకొత్తపల్లి: మరికల్‌లో ఇంటింటి ప్రచార నిర్వహిస్తున్న బీరం విజయమ్మ

---

# గులాబీశ్రేణుల భారీ ర్యాలీ

- ఎన్టీఆర్ చౌరస్తాలో ఆకట్టుకున్న ప్రచారం
- బీరం కు మద్దతుగా కదిలిన యువత
- గులాబీల జెండలే రామక్క.. పాటకు స్టెప్పులు

కొల్లాపూర్, నవంబర్ 21: కొల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను బీఆర్ఎస్ నాయకులు కోరారు. 19 ఏండ్లలో జూపల్లి కృష్ణారావు చేసిన ప్రగతి,ఐదేళ్లలో ఎమ్మెల్యే బీరం చేసిన అభివృద్ధిని బేరీజు వేసి చూడాలని మాజీ వైస్ ఎంపీపీ అహ్మద్‌ఘోరీ, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖరాచారి, ఎల్లాగౌడ్, కౌన్సిలర్లు పస్పుల కృష్ణ, చిట్టెమ్మారవీందర్, సత్యం యాదవ్ ఓటర్లను కోరారు. ఎంతకాలం పనిచేసింది గొప్ప కాదని, నియోజకవర్గానికి ఎంత అభివృద్ధి చేశామన్నది ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే అభ్యర్థి బీరం కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



కొల్లాపూర్ 9వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**అలరించిన ఆటాపాట..**

మంగళవారం సాయంత్రం పట్టణంలో 10వ వార్డులకు చెందిన సుమారు 200 మంది బీఆర్ఎస్ యువకులు బీరం హర్షవర్ధన్‌రెడ్డికి మద్దతుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గులాబీ జెండలే రామక్కా పాటకు ఎన్టీఆర్ చౌరస్తాలో గులాబీ శ్రేణులు స్టెప్పులేసి అందరినీ అలరించారు. ర్యాలీలో పాల్గొన్న వారంతా ఆ పాటకు డ్యాన్స్‌లు చూస్తూ ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. ఈపాటతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఐక్యతను చాటారు.



కొల్లాపూర్‌లోని ఎన్టీఆర్ చౌరస్తాలో డ్యాన్స్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## వృద్ధులు ఇంటి వద్దే ఓటేయాలి

కొల్లాపూర్, నవంబర్ 21: 80 ఏండ్లు పైబడిన వృద్ధులు, వికలాంగులు ఇంటివద్ద నుంచే ఓటు వేయవచ్చని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సతీశ్‌కుమార్ తెలిపారు. కొల్లాపూర్ మండలం సింగవట్నంలో మంగళవారం ఓ ఇంటి వద్ద వృద్ధురాలి ఓటింగ్ ప్రక్రియను చేపట్టింది. ఈ ఓటింగ్ ప్రక్రియను కొల్లాపూర్ నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు సురేశ్‌కుమార్, సహాయ ఎన్నికల అధికారి శ్రీకాంత్ పర్యవేక్షించారు.

## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తి

వీపనగండ్ల, నవంబర్ 21: వీపనగండ్ల, చిన్నంబావి, పాన్‌గల్ మండలాలకు సంబంధించిన మొత్తం 33 మంది వికలాంగులు, సీనియర్ సిటిజన్‌లకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్స్‌ను మైక్రో అబ్జర్వర్ ప్రవీణ్ బృందం సమక్షంలో నిర్వహించినట్లు ఎంపీడీవో కతలప్ప తెలిపారు. వీపనగండ్ల 18 మంది, చిన్నంబాయి 12 మంది, పాన్‌గల్ ముగ్గురికి పోస్టల్ బ్యాలెట్స్ ను నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మండలంలో గోపల్‌దిన్నె, కల్వరాల, సంగినేనిపల్లి, బొల్లారం, నాగర్లబండ తండా, వల్లభాపురం గ్రామాల్లో పర్యటించినట్లు తెలిపారు.